క్లుప్తంగా

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మర్రిపూడి: ఐసీడీఎస్ కొండపి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూపర్‌వైజర్ సుచరిత తెలిపారు. మండలంలోని అయ్యపురాజుపాలెం, ధర్మవరం గ్రామంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు ఓసీ అభ్యర్థులు ఈనెల 27వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలలోపు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
కొండపి(సింగరాయకొండ): ఐసీడీఎస్ కొండపి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ మాధవీలత తెలిపారు. మండలంలోని పెట్లూరు-2 అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు ఓసీ అభ్యర్థులు ఈనెల 27వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల్లోపు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మండల సర్వేయర్‌గా సుబ్బారావు

లింగసముద్రం: లింగసముద్రం తహసీల్దర్ కార్యాలయంలో మండల సర్వేయర్‌గా సుబ్బారావు బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. గత కొద్ది రోజులుగా మండల సర్వేయర్ లేకపోవడంతో కలెక్టర్ సుబ్బారావును మండల సర్వేయర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సుబ్బారావు బాధ్యతలను స్వీకరించరు. ఆత్మకూరు సర్వేయర్‌గా పనిచేస్తూ బదిలీపై లింగసముద్రం వచ్చారు.

వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయం మార్పు

కందుకూరు రూరల్: కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయం మరమ్మతుల కారణంగా తహసీల్దార్ కార్యాలయ మెయిన్ గేట్ ఎడమ వైపు ఉన్న పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంలోనికి మార్చినట్లు ఏడీఏ పి.అనసూయ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని వలేటివారిపాలెం, కందుకూరు గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాలకు సంబంధించిన రైతులు, ప్రజాప్రతినిధు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



రేగులచలకలో ఓటు హక్కు వినియోగించుకోవాలని చెబుతున్న అధికారులు

సీఎస్‌పురం (పామూరు): రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇందుకోసం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా అన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నపునాయునిపల్లి, వి.బైలు, రేగులచలక, అయ్యలూరివారిపల్లె, అంబవరం , కొత్తపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయనతో పాటు సెక్టార్ అధికారి రాజాల కొండారెడ్డి, పోలీస్ అధికారి షేక్ ఉమర్‌జకీర్‌తో కలిసి పరిశీలించారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం ఎలాంటి రాజకీయ వాతావరణం నెలకొందని ప్రజలతో ఆరా తీశారు.

నేడు శింగరకొండలో షాపుల లీజుకు వేలం

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన 9 షాపులను లీజుకు ఇచ్చేందుకు నేడు శనివారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థాన సహాయక కార్యదర్శి టి. సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు రూ. 1 లక్ష ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.

డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడిగించాలి

గిద్దలూరు రూరల్: డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడగించాలని బీజేపీ నాయకులు రైల్వే ఎస్‌డీజీఎం అరవింద్ మల్కేడేను శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. డబ్లింగ్ రైల్వే పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు సమస్యను వివరించారు. తెనాలి నుంచి మార్కాపురం, కర్నూల్ నుంచి నంద్యాల, కడప నుంచి నంద్యాల వరకు కొనసాగుతున్న డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడిగించాలని వారు కోరారు. బీజేపీ నాయకులు డాక్టర్ జీవీ నారాయణ, రామాంజనేయులు, కాసులు, ఉదయ్‌శంకర్ ఉన్నారు.

జీవనోపాధి మెరుగుదలకు రుణాలు

మార్కాపురం రూరల్: మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ఉపయోగించుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ సూచించారు. శుక్రవారం పట్టణ, రూరల్ పరిధిలోని లబ్ధిదారులకు పీఎంఈజీపీ పథకం కింద మంజూరైన రుణాలను మేనేజర్ అబ్దుల్ రహీమ్ ద్వారా అందజేశారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిన నేతలు



కందుకూరు: బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట



పీసీపల్లి: విజయవాడకు తరలివెళ్తున్న ప్రజలు, నాయకులు



టంగుటూరు నుంచి..

వలేటివారిపాలెం: సామాజిక సమతా సంకల్పం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ మహాశిల్పం బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల అవిష్కరణ కార్యక్రమానికి మండల వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తరలివెళ్లినట్లు ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలంలోని పోకూరులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేడ్కర్ విగ్రహం, అంబేడ్కర్ వనాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి మండల నుంచి బయల్దేరిన బస్సును ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు.

ఉలవపాడు: మండల పరిధిలో అంబేడ్కర్ అభిమానులు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. మండల పరిధిలో రెండు బస్సుల్లో సుమారు 110 మంది తరలివెళ్లారు. ఎంపీడీఓ విజయకుమారి ఈ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోతురాజు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్‌భాషా, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, డీలర్ల సంఘ అధ్యక్షులు అహ్మద్ బాషా తరలివెళ్లారు.



హనుమంతునిపాడు నుంచి విజయవాడ తరలిన బస్సులు

కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సామాజిక న్యాయ మహాశిల్పమైన బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో వందల మంది కార్యకర్తలు విజయవాడ తరలివెళ్లారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటుందని, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ నామినేటెడ్ పదవులను ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు కేటాయించామన్నారు.

లింగసముద్రం: మండలం నుంచి శుక్రవారం ఉదయం బస్సు బయలుదేరి వెళ్ళింది. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పిచ్చపాటి తిరపతిరెడ్డి, సర్పంచ్ పులి పెదరాఘవు జెండా ఊపి ప్రారంభించారు. జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్టారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 300 మందికి పైగా బస్సులు, కార్లలో తరలివెళ్లారు. తొలుత స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్, వెంకటేశ్వరకాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 350 మందికి పైగా పలు వాహనాల్లో విజయవాడ తరలివెళ్లారు. మండలంలోని ముఖ్య నాయకులంతా కార్యక్రమానికి తరలివెళ్లినట్లు మండల జేసీఎస్ కన్వీనర్ మురళి తెలిపారు.

టంగుటూరు: విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి టంగుటూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మలవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: సామాజిక సమతా సంకల్ప సభకు జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అడ్డ రోడ్డు వద్ద వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మనోహర్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, జరుగుమల్లి సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, పచ్చవ సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు కొండూరి ప్రశాంతరెడ్డి, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, కసుకుర్తి బద్రి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. విజయవాడలో జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు కనిగిరి నుంచి తరలిన బస్సులకు ఆయన జెండా ఊపారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీసీపల్లి: విజయవాడలో నిర్మించిన స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ (అంబేడ్కర్) విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం తిలకించేందుకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. 125 అడుగులు అంబేడ్కర్ విగ్రహం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పీసీపల్లి సర్పంచ్ తాళ్లూరి మరియమ్మ అన్నారు.

హనుమంతునిపాడు: మండలం నుంచి శుక్రవారం భారీగా తరిలారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఎస్ .మధుసూదన్ రెడ్డి, నాయకులు ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.



కనిగిరి : విజయవాడకు తరలుతున్న బస్సులు



కొండపి మండలం పెద్ద కండ్లగుంట నుంచి..



లింగసముద్రం: జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న సర్పంచ్



ఉలవపాడులో బయలుదేరిన అభిమానులు



సింగరాయకొండలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు



జరుగుమల్లి నుంచి..

ప్రజారోగ్యమే జగనన్న లక్ష్యం



పాకలలో మాట్లాడుతున్న ఎంపీడీఓ షేక్ జమీఉల్లా



ఆరోగ్య సురక్ష శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న ప్రసాద్



ఉలవపాడులో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

సింగరాయకొండ: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తెలిపారు. మండలంలోని పాకల-2 గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సీనియర్ మెడికల్ అధికారి కె. దీరేంధర్‌కుమార్, స్పెషలిస్టులు డాక్టర్ కుమార వర్మ, ఎస్.వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం

జరుగుమల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందరికీ ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకుడు కంచర్ల ప్రసాద్ తెలిపారు. మండల పరిదిలోని చిరికూరపాడులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. 332 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె.జలజాక్షి, వైద్యులు ఎ.లీనా, రాజేంద్రసాయి, నిఖిల, ఆరోగ్య విస్తరణాధికారి పి.వెంకటేశ్వర్లు, సచివాలయ కార్యదర్శి విద్యుల్లత, నాయకులు పాలడుగు వీరయ్య చౌదరి, బెజవాడ శేషయ్య పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఆరోగ్య సురక్ష

ఉలవపాడు: నిరుపేదలకు అండ ఆరోగ్య సురక్ష అని ఎంపీడీఓ విజయ, ఈఓపీఆర్డీ చెంచమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉలవపాడులోని జనరల్ స్కూల్‌లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ వారి ఇంటి వద్దకే మందులు అందిస్తున్నారని తెలిపారు. కరేడు వైద్యాధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద వర్గాలకు వరం లాంటిదని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని పునుగోడు సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు మాట్లాడుతూ అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ స్వప్న, ఎం. విజయ కుమార్, పి. మాబు సుభాన్, వి. నాగరాజు పరీక్షలు చేశారు. వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ చెన్నుబోయిన తిమ్మయ్య, ఉపసర్పంచ్ అల్లాటిపల్లి వెంకటరెడ్డి, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, ఈఓ ఆర్‌డీ అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి: మందుల కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



విజేతగా నిలిచిన టంగుటూరు-3 కబడ్డీ మహిళా జట్టు



బాలికల క్రికెట్ జట్టును అభినందిస్తున్న ఎంపీడీఓ జలజాక్షి

జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీడీఓ కె.జలజాక్షి ప్రారంభించారు. కె.బిట్రగుంటలో బాలుర, బాలికల బ్యాడ్మింటన్ ఫైనల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. బాలికల బ్యాడ్మింటన్‌లో కె.బిట్రగుంటపై వర్ధినేనివారిపాలెం విజేతగా నిలిచింది. బాలుర విభాగంలో కె.బిట్రగుంటపై చింతలపాలెం జట్టు విజేతగా నిలిచింది. అలాగే చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికల క్రికెట్ మ్యాచ్‌లో నర్సింగోలు టీంపై చిరికూరపాడు విజేతగా నిలిచింది. విజేతలను ఎంపీడీఓ కె.జలజాక్షి అభినందించారు. కార్యక్రమంలో పీడీలు ప్రసాద్, శ్రీనివాసరావు, మురళీమోహన్, సచివాలయ కార్యదర్శులు షఫీ, కిషోర్, విద్యుల్లత పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. కొణిజేడు-టంగుటూరు-3 సచివాలయాల మహిళా జట్లు కబడ్డీ మ్యాచ్‌లో తలపడగా టంగుటూరు-3 జట్టు విజేతగా నిలిచిందని ఎంఈఓ-2 బాలాజీ తెలిపారు. పీడీ అరుణ, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యునాని వైద్యం వినియోగించుకోండి



కొత్తపేటలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న యునాని వైద్యురాలు ప్రియదర్శిని

గుడ్లూరు: యునాని వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని యునాని వైద్యరాలు డాక్టర్ ప్రియదర్శిని అన్నారు. కొత్తపేటలో యునాని ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ ప్రియదర్శిని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా యునాని వైద్య మందులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ భారతీయ వైద్య చరిత్రలో యునాని వైద్యంకు గొప్ప విశిష్టత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యునాని వైద్యాన్ని ప్రోత్సహిస్తూ అవసరమైన అన్ని రకాల మందులను అందిస్తోందన్నారు. వైద్య సిబ్బంది మల్లిఖార్జున, విజయలక్ష్మి, ప్రీతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

పారదర్శకంగా కులగణన నిర్వహించాలి



చెన్నపునాయినిపల్లెలో వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్, నోడల్ అధికారి



గుడ్లూరులో కులగణన సర్వే చేస్తున్న సిబ్బంది



ఉమ్మనపల్లిలో కులగనణ నిర్వహిస్తున్న సిబ్బంది

గుడ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను మండలంలోని అన్ని గ్రామాల్లో పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్, ఎంపీడీఓ రాజశేఖరరావు పేర్కొన్నారు. గుడ్లూరులో కులగణన సర్వే కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఎంపిక చేసిన కులగణన సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి యాప్‌లో ఇచ్చిన అంశాలను ఇంటి యజమానులకు వివరించి అత్యంత పగడ్బందీగా సమాచార వివరాలను నమోదు చేయాలన్నారు.

లింగసముద్రం: మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో కులగణన సర్వే శుక్రవారం నుంచి ప్రారంభం అయినట్లు ఎంపీడీఓ శేషుబాబు చెప్పారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ వివరాలు సేరిస్తారని చెప్పారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సేకరించిన సమాచారాన్ని సిటిజన్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా మండలాధికారులు ధ్రువీకరిస్తారని చెప్పారు.

పీసీపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సచివాలయాల్లో శుక్రవారం కులగణన ప్రారంభమైంది. ఈ నెల 19 నుంచి 28 వరకు జరుగుతుందని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సర్వే అనంతరం మిగిలిన కుటుంబాల వారు 29 నుంచి ఫిబ్రవరి 5లోపు సచివాలయాలకు వచ్చి వివరాలు తెలియజేయాలన్నారు.

సీఎస్‌పురం (పామూరు): కులగణన సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని వైజీపేట సచివాలయ నోడల్ అధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరాతో కలిసి వలంటీర్ల ద్వారా చేపట్టిన కులగణన సర్వేను పరిశీలించారు. భుత్వం నిర్దేశించిన గడువులోగా కచ్చితంగా సర్వే పూర్తి చేయాలన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని 14 సచివాలయ పరిధిలో కులగనన సర్వే శుక్రవారం ప్రారంభమైంది. ఎంపీడీఓ కె.లలిత మాట్లాడుతూ సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానితో సర్వేకు సంబంధించి అన్ని వివరాలు అడిగి తెలుసుకొని సర్వే నిర్వహించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కందుకూరు: పట్టణ పరిధిలోని వెంకటాద్రిపాలెం 11కేవీ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంతో ఫీడర్ పరిధిలోని కాలనీల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ టీవీ నరసింహం తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దద్దాల నియామకంపై హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న కన్వీనర్, నాయకులు, ప్రజాప్రతినిధులు

పీసీపల్లి: కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ నియామకం పట్ల పీసీపల్లి మండల నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి తాము కట్టుబడుతున్నట్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎవరిని పెట్టినా కూడా తాము మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా బుర్రాను తప్పించడం పట్ల పీసీపల్లి మండలం నుంచి ఎవరూ రాజీనామా చేయడం లేదని, అధినేత నిర్ణయమే తమకు శిరోధార్యమేనన్నారు. మండల నాయకులుగా తాము దద్దాల అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, ఎంపీటీసీ కొండారెడ్డి, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.